తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
22 ఆగస్టు 2025





# గణపతి భక్తి చాటితే...
## వృక్షం సమాజానికి నీడనిస్తుంది

- విత్తన గణపతినీ పూజిద్దాం...పర్యావరణాన్ని కాపాడుదాం
- బీసీ కమిషన్ మాజీ సభ్యులు నూలి శుభ ప్రద్ పటేల్

**తాండూరు అగస్టు 21(జనంసాక్షి) :** గణపతి భక్తి చాటితే. వృక్షం సమాజానికి నీడనిస్తుందని బీసీ కమిషన్ మాజీ సభ్యులు నూలి శుభ ప్రద్ పటేల్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎన్ఎస్‌పి ట్రస్ట్ కార్యాలయంలో విత్తన గణపతి విగ్రహాలను మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ లు కోట్రిక విజయలక్ష్మి, హిందూ ఉత్సవ్ సమితి అద్యక్షురాలు స్వప్న పరిమళ మరియు ఎన్.ఎస్.పి ట్రస్ట్ చైర్ పర్సన్ శివానితో కలిసి విత్తన గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ మాజీ సభ్యులు నూలి శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన వ్యవస్థాపకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన పర్యావరణ పరిరక్షణ కోసం విత్తన గణపతి పంపిణి చేయడం జరిగిందన్నారు. విత్తన గణపతినీ పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి వినాయకుని ప్రతిష్టాపించి పూజించాలన్నారు. నీటి కాలుష్యం ఏర్పడకుండా విత్తన గణపతిని ప్రతిష్టాపించి నిమజ్జనం రోజు వినాయకుని ఇంటి దగ్గరే నిమజ్జనం చేయవ చ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ ప్రెసిడెంట్ బసంత్, సోమనాథ్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సెక్రటరీ మోహన్ గౌడ్, సతీష్, గణేష్. వివిధ సంఘాల నాయకులు మల్లప్ప, గుండప్ప, పరమేష్, రమేష్, నర్సిములు, రవి, దీపక్, భీమప్ప ఎన్ఎస్‌పి ట్రస్ట్ సభ్యులు భాను, నరేష్ గౌడ్, హరీష్, విజయ్, మహేష్, మనోహర్, శేఖర్ పాల్గొన్నారు.



## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సమస్యలు
# తక్షణమే పరిష్కరించాలి
### బాచుపల్లి కమిటీ సిపిఎం

**నిజాంపేట్ ఆగస్టు 21( జనం సాక్షి) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రగతినగర్, నిజాంపేట్ ,బాచుపల్లి రెవెన్యూ డివిజన్స్ లో స్థానిక సమస్యల పై సర్వే నిర్వహించి కమిషనర్ కి సమస్యల పరిష్కారం కొరకు వినతి పత్రం గురువారం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి వెంకటరామయ్య కమిషనర్ కి కార్పొరేషన్ పరిధిలోని సమస్యలను వివరించటం జరిగింది. ముఖ్యంగా ప్రగతి నగర్ మూడో డివిజన్ పరిధిలో మంచినీరు సరఫరా ఐదు రోజులకు ఒకసారి వస్తున్నందు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రగతి నగర్ లో బస్సు షెల్టర్ల సమస్య తీవ్రంగా ఉందని మహిళలు పిల్లలు సామాన్య ప్రజానీకం బస్సుల కొరకు వర్షంలో తడుస్తూ

➤ 3లో..

# కళాకారుల పిల్లలకు నోటు పుస్తకాలు

**శేరిలింగంపల్లి ఆగస్టు 21(జనంసాక్షి) :** ఎక్స్‌ట్రామైల్ స్వచ్ఛంద సంస్థ ద్వారా శేరిలింగంపల్లి మండలంలోని సురభి కాలనీలో ఉండే సురభి నాటక కళాకారుల పిల్లలకు 60 మందికి సుమారు 15వేల రూపాయల విలువ గల నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురభి నాటక కళాకారుల తరపున మాట్లాడుతూ జయానంద్, కాలని యువ నాయకుడు పూజిత్ సాయికుమార్లు మాట్లాడుతూ ఈ నోటు పుస్తకాలు అందించి ఏకం యుఎస్ఎ సంస్థవారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఏటా ఇలాగే నోటుపుస్తకాలు, శానిటరీ ప్యాడ్లు, ఇన్నర్ వేర్ అలాగే ఎప్పటికప్పుడు అడిగిన అవసరాలు సమకూరుస్తురీ నాటక కళాకారుల కుటుంబాలకు అండగా ఉన్న ఎక్స్‌ట్రామైల్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు నాగమోహన్ కి కృతజ్ఞతలు తెలియచేసారు.




# కురిసిన వర్షాలతో రోడ్లపై వరి నాట్లు

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త మాణిక్ రెడ్డి
- అజీజ్‌నగర్ ఎస్సీకాలనీ రహదారిలో వరినాట్ల పండుగ

**మొయినాబాద్ ఆగస్టు 21 జనంసాక్షి :**
రోడ్లు ఇంత అద్వానమా ప్రభుత్వము ఉందా లేదా అన్నట్టుగా గ్రామీణ రోడ్లు కురిసిన వర్షాలతో గుంతలు పడి బురదమయంగా అయ్యాయని బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త మాణిక్ రెడ్డి, గ్రామ నాయకులు శ్రీధర్‌లు, పేర్కొన్నారు. గురువారం అజీజ్ నగర్ ఎస్సీ కాలనీలో మహిళలు రోడ్లపై వారి నార్లు వేశారు. కురిసిన వర్షాలు జలమయంగా గుంతలు పడి మాదకరంగా మారడంతో అజీజ్ నగర్ ఎస్సీ కాలనీ వాసులతోపాటు ప్రయాణికులు కలిసి రోడ్లే పంట పొలాలు అంటూ వరి నారుతో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీ కొత్త మాణిక్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ సుజాత రాజు, బండ్లగూడ శ్రీధర్ లు పాల్గొని వారితోపాటు వరి నారు వేశారు. వారు మాట్లాడుతూ...శ్రీనిధి పాఠశాల మొదలుకొని అజీజ్ నగర్ గ్రామం వరకు అద్వాన రోడ్లు బురదమయంగా గుంతలపాటి ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నిధులు మంజూరైన అధికారులు పట్టించుకోకపోవడం



దీనికి నిదర్శనం అన్నారు. అధికారులు ఎక్కడున్నారు. కానీ ప్రజలు మాత్రం రోడ్లపై వరి నారు వేయడం గ్రామస్తులతో పాటు ప్రయాణికులకు ఎంతో ఆనందాన్ని ముచ్చటగా మారిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మంజూరైన నిధులతో రోడ్డు వేయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త మాణిక్ రెడ్డి, బండ్లగూడ శ్రీధర్, గోపాల్, మాణిక్యం, అశోక్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొడంగల్ నయీం జన్మదిన వేడుకలు



**కొడంగల్, ఆగస్టు 21(జనం సాక్షి):** కొడంగల్ పట్టణ అధ్యక్షుడు నయీం జన్మదిన వేడుకలు గురువారం కొడంగల్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ ఈదమ్మ పోచమ్మ దేవాలయంలో వైభవం గా శంకు పూజ



**రాజేంద్రనగర్, ఆగస్టు20 (జనంసాక్షి) :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి లోని బుద్వేల్ గ్రామంలో కొలువై ఉన్న అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ ఈదమ్మ, పోచమ్మ, దేవాలయంలో శంకు పూజ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. బుధవారం, అమ్మవార్లకు శంకు పూజ, వేద పండితులు శ్రీశ్రీశ్రీ రేవల్ల రాజుశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. శంకు పూజ అనంతరం మహిళలు మంగళ హారతులు పట్టారు. అనంతరం దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి వెసెల్ల గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత శివానంద్ రెడ్డి, దయానంద్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు జయ ప్రకాష్, డేవిడ్ దయానంద్, వై.శ్రీధర్, జీ.బాబురావు, బొక్క ప్రభాకర్ రెడ్డి లలిత్ వర్రీ, ఆర్. శ్రవణ్, పి. శ్రీధర్, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని విజయవంతం చేశారు.

## సీఎం రేవంత్ రేపటి ఓయూ పర్యటన వాయిదా



**ఓయూ ఆగస్టు 21 (జనంసాక్షి):** సీఎం రేవంత్ రెడ్డి రేపటి ఉస్మానియా యూనివర్సిటీ పర్యటన 25వ తేదీకి వాయిదా పడినట్లు తెలుస్తోంది. రేపు ఆయన ఢిల్లీ వెళ్లనున్నారు. ఉప రాష్ట్రపతి ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శ న్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి రేపు ఢిల్లీకి వెళ్తున్నారు. దీంతో ఓయూ పర్యటన వాయిదా పడింది. ఓయూలో పలు హాస్టళ్ల నిర్మాణాలతో పాటు అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారని ముం దే షెడ్యూల్ ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే.

## నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

- హైడ్రా కమిషనర్ రంగనాథ్



**ఓయూ ఆగస్టు 21 (జనంసాక్షి):** ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నూతన టెక్నాలజీని పెంపొందించుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు సూచించారు. గురువారం జరిగిన ఓరియెంటేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ కళాశాలకు గొప్ప చరిత్ర ఉందని, విద్యార్థులు దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విసి కుమార్ కూడా పాల్గొన్నారు.



**తెలంగాణ బంద్‌కు ఖమ్మం వ్యాపారస్తుల మద్దతు!**

**ఓయూ ఆగస్టు 21 (జనంసాక్షి): ఈనెల 22న తెలంగాణ బంద్‌కు ఉమ్మడి ఖమ్మం వ్యాపారస్తులు మద్దతు తెలిపారు. ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతిని కలిసి మద్దతు తెలియజేస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా మార్వాడి, రాజస్థానీ, గుజరాతీ వ్యాపారాల వల్ల నష్టపోయిన వారు చాలామంది ఉన్నారని తిరుపతి పేర్కొన్నారు.**

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే

- గాయపడ్డ వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే
- కోటి రూపాయల నగదు , ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాడ్ చేసిన బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్ ఆగస్టు 21 (జనంసాక్షి):** రామంతాపూర్ కరెంట్ షాక్ ఘటనలో ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితులకు న్యాయం చేయాలంటూ ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే బండారీ . గోకుల్ నగర్ లో శ్రీకృష్ణ శోభాయాత్రలో విద్యుత్ షాక్ తో ఐదుగురు మృతి చెందడం బాధాకరం అని ఎమ్మెల్యే తెలిపారు.మృతులు రాజేంద్రరెడ్డి, వికాస్, శ్రీకృష్ణ, శ్రీకాంత్, సురేష్ యాదవ్ గార్ల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.అలాగే గాయపడ్డ వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి అని ఆయన అన్నారు.వారు కోలుకునే వరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు.వారికి అన్ని విధాలా అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అపర్ణ జినాన్ వద్ద బుల్కాపూర్ నాలాను పునరుద్ధరించండి

**రాజేంద్రనగర్,ఆగస్టు21(జనంసాక్షి):** బీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడ పరిధిలో నిర్మిత మవుతున్న అపర్ణ జినాన్, సాస్ ఐవా మద్య గుండా ప్రవహించే బుల్కాపూర్ నాలాను పరిరక్షించాలని మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి బుల్కాపూర్ నాలా వద్ద పర్యటించారు. నిర్మాణ సంస్థ మురుగునీటి వ్యవస్థను సరి దిద్దకుండా అపర్ణ జినాన్ ప్రక్కగా మురుగు నీటిని హాల్ మార్క్ విసినియా వద్ద ఉన్న గండిపేట్ హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ వారి పైప్లైన్ మీదుగా తాత్కాలిక మురుగు పారుదల ఏర్పాటు చేయడంతో రాబోయే కాలంలో అటు ముష్కిం చెరువు కలుషితం అవడం ఇటు స్థానికులకు మురుగు నీటి కారణంగా పలు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని. ప్రస్తుతం నిర్మితమవుతున్న బహుళ అంతస్తుల సముదాయాల గుండా ప్రవహించే బుల్కాపూర్ నాలాను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి సహజంగా ప్రవహించే నీటి అడ్డు కట్టలను తొలగించాలని, అలాగే బహుళ అంతస్తు సముదాయాలు కొరకు నిర్మించిన రెడీ మిక్స్ ప్లాంట్లు కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించని కారణంగా వాయు కాలుష్యం పెరగడంతో పాటు ప్రక్కనే ఉన్న నీటి వనరులపై కాలుష్య ప్రభావం చూపుతుందని, దీనిపై మున్సిపాలిటీ అధికారులు, హెచ్.ఎం.డి.ఏ, హైదరాబాద్ మెట్రో



వాటర్ వర్క్స్, హైడ్రా, కాలుష్య నియంత్రణ మండలి ఇరిగేషన్ శాఖ వారు సంయుక్తంగా బుల్కాపూర్ నాలాను పరిశీలించి తక్షణమే నాలాను పునరుద్దించే కార్యక్రమం చేపట్టి పర్యావరణాన్ని కాపాడాలని బీఆర్ఎస్ నాయకులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జి.నరేందర్, బి.ఉపేందర్నాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సంతోష్, యాలల కిరణ్, ఆరిఫ్ మహమ్మద్, రాజేంద్రప్రసాద్, దస్తగిర్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

- హిందూ ఉత్సవ సమితికి ప్రహాగోడకు రూ.1కోటి
- తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



**తాండూరు అగస్టు 21(జనంసాక్షి):** రాబోయే వినాయక చవితితో పాటు అన్ని పండగలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు ఆధ్వర్యంలో హైదరాబాద్ లో చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,ని ఆయన నివాసాల్లో సమితి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు చీఫ్ విప్ మహేందర్ రెడ్డిని సన్మానించారు. హిందూ ఉత్సవ సమితి అభివృద్ధికి సహకరించాలని సమితి సభ్యులు ఆయనను కోరారు.ఇందుకు చీఫ్ విప్ మహేందర్ రెడ్డి స్పందించి హిందూ ఉత్సవ సమితి ప్రహారి గోడ నిర్మాణానికి రూ. 1 కోటి అందిస్తానని ప్రకటించారు. దీంతో హిందూ ఉత్సవ సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రొంపల్లి సంతోష్, ఉపాధ్యక్షులు గూలి పరమేశ్వర్ స్వామి, శ్రీకాంత్ రెడ్డి, సహాయ కార్యదర్శులు వెంకటేశం (మిర్చి), మంతన్ గౌడ్ అశోక్, కోట్ల రాజ్ కుమార్, అధికార ప్రతినిధి పర్యాద రామకృష్ణ, సాంస్కృతిక కార్యదర్శులు దావులయ్య, దేవగారి రమేష్, ప్రచార కార్యదర్శులు కుమార్ వాల్మీకీ, గోపాల్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఆర్థిక ప్రణాళికలో అగ్రగామి

- 94 శాతం ముందస్తు ప్రణాళిక, 87 శాతం లైఫ్ ఇన్సూరెన్స్ సేవింగ్స్




**ఖైరతాబాద్, ఆగస్ట్ 21 (జనంసాక్షి) :** ఇన్సూరెన్స్ అవగాహన కమిటీ (ఐఏసీ–లైఫ్), ఐఎంఆర్ బి.కాంతార్ కలిసి నిర్వహించిన తాజా అధ్యయనం ప్రకారం, తెలంగాణ ముఖ్యంగా హైదరాబాద్ ప్రాంతం భవిష్యత్ దృష్టి కలిగిన ఆర్థిక అవగాహన మార్కెట్‌గా వెలుగు చూసిందని ఇన్సూరెన్స్ అవగాహన కమిటీ (ఐఏసీ–లైఫ్), కో–చైర్‌పర్సన్ వెంకటాచలం తెలిపారు. ఈ అధ్యయనం, దేశవ్యాప్తంగా లైఫ్ ఇన్సూరెన్స్ విస్తరణలో ప్రాంతీయ సమాచారం ఎంత ముఖ్యమో స్పష్టం చేసిందన్నా రు. ఈ డేటా, భారత దేశంలో లైఫ్ ఇన్సూరెన్స్ అవగాహనను పెంచడానికి ప్రాంతానుసారంగా ప్రత్యేక వ్యూహాలను రూపొందించేందుకు ఉపయోగ పడుతుందన్నారు. మార్కెటింగ్ డేటా, అనలి టిక్స్ లో ప్రపంచ వ్యాప్తంగా అగ్రగామి అయి న కాంతర్‌కు సబ్సే పహ్లే లైఫ్ ఇన్సూరెన్స్ ప్రచారం కోసం వినియోగదారుల మనస్తత్వాన్ని అర్థం చేసు కునే బాధ్యత అప్పగించ బడిందన్నారు. తెలంగా ణ ఆర్థికంగా జాగ్రత్తతో ముంద డుగు వేస్తోందన్నారు. రక్షణ, ప్రణాళిక, ముందస్తు రిటైర్మెంట్ కీ ప్రాధా న్యం ఇక్కడ లైఫ్ ఇన్సూరెన్స్ కొనుగోలు చేయడా నికి సిద్ధత మాత్రమే కాకుండా, దీన్ని దీర్ఘకాలిక సంపద సృష్టి సాధనంగా వినియోగించాలనే ఆసక్తి కూడా బలంగా కనిపిస్తోందని అన్నారు.

# చౌదర్‌పల్లిలో ఘనంగా పోచమ్మ బోనాల వేడుక





**పోచమ్మకు నైవేద్యాల సమర్పణ.. ఆకట్టుకున్న మహిళల నృత్యలు**

**తలకొండపల్లి ఆగష్టు 21(జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల మహొత్సవాలు చౌదర్ పల్లి గ్రామంలో గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.శ్రావణమాసంలో తలకొండ పల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో గురువారం పోచమ్మ తల్లి అమ్మవారికి అన్ని కులాల ప్రజలు బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.అందంగా అలంకరించిన బోనాలు, మొలుకల తొట్టి,లతో మహిళలు ఊరేగింపుగా బయలుదేరారు. అమ్మ వారి చుట్టూ బండ్లు ఊరేగింపుగా తిరిగాయి, మహిళలు, యువకులు, డోలు వాయిద్యాలతో బోనం ఎత్తుకుని నృత్యాలు చేస్తూ ఉత్సాహం నింపారు. అమ్మవారికి బొట్టు,బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబం సభ్యుల సమేతంగా దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎమిరెడ్డి భగవాన్ రెడ్డి, మాజీ సర్పంచులు ధ్యాసమోని చంద్రయ్య, బాల మైసయ్య, మల్లమ్మ, మాజీ ఎంపీటీసీలు పెంటమ్మ రామస్వామి,పద్మమ్మ,మాజీ ఉపసర్పంచులు బిస శ్రీనివాసరెడ్డి రామ్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు తూర్పు శ్రీను,రామస్వామి,గ్రామ పెద్దలు భూపాల్ రెడ్డి, తడిసిన హరిందర్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి,కొవురి రాజురెడ్డి, రఘుమారెడ్డి, వడ్ల సత్యం, జాజాల నరేష్, పర్వతాలు,శేఖర్ రెడ్డి, రవికిరణ్ రెడ్డి, కాలే కృష్ణ, కాలే శ్రీనివాసులు, రాఘవేందర్, సి. హెచ్ శీను, మహేష్, అనిల్, అఖిల్ శ్రీశైలం పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న పార్టీ కాంగ్రెస్

### కుర్మిద్ద తాడిపర్తి గ్రామాల్లో 10 కోట్ల 27 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు



**యాచారం, ఆగస్టు 21 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో గ్రామాల్లోని పేద ప్రజలు అందరూ సంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యే మాల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. యాచారం మండలంలోని తాడిపర్తి, కురిమిద్ద గ్రామాల్లో సీసీ రోడ్లు అండర్ డ్రైనేజ్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, పలువురు అధికారులతో కలిసి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణలో అర్హులందరికీ రేషన్ కార్డులు, పేదోడి సొంతింటి కల ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని, కోట్లాది రూపాయలతో ప్రతి గ్రామంలోని రోడ్లు అండర్ డ్రైనేజీ తాగునీటి వసతి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. తాడిపత్రిలో నీటి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. ఫార్మాసిటీలో భూమి కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని, ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మస్కు నరసింహ, మాజీ సర్పంచులు రాజశేఖర్ రెడ్డి,దూస రమేష్, నాయకులు వరికుప్పల సుధాకర్, సామ నిరంజన్, జోసెఫ్, శ్రీకాంత్, ఎంపీడీవో రాధా రాణి, ఎంపీవో శ్రీలత వ్యవసాయ అధికారి రఘునాథ్ పంచాయతీరాజ్ డిఈ శ్రీనివాస్ , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నందివనపర్తిలో అంగరంగా వైభవంగా పోచమ్మ బోనాలు



**యాచారం, ఆగష్టు21(జనం సాక్షి)** తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి బోనాల పండుగ ప్రతీక. ప్రకృతితో మమేకమై జీవించే వ్యవసాయ ఆధారిత సమాజ సాంప్రదాయ సామూహిక తాత్వికత, బోనాల పండుగ సందర్భంగా యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో గురువారం పోచమ్మ తల్లి బోనాల జాతర భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా నిర్వహించారు. బోనాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.ఎన్.రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ డాక్టర్ రాజు నాయక్,కంబాలపల్లి ఉదయశ్రీ, మూడేడ్ల వెంకట్ రెడ్డి,హాజరైనారు. ఈ తెల్లవారుజామున అమ్మవారికి ఆలయ అర్చకులు అభిషేకం నిర్వహించి.. తొలి బోనం సమర్పించారు. డప్పుచప్పుళ్ల మధ్య విన్యాసాలు, నృత్యాలతో తిరుగుతూ ఊరేగించారు. విన్యాసాల మధ్య యువకుల కేరింతలతో బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. సంప్రదాయబద్ధంగా ముస్తాబైన మహిళలు నెత్తిన బోనాలతో బాజభజంత్రీల మధ్య ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవార్లకు బోనం నైవేధ్యంగా సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. సాయంత్రం వేలాదిగా భక్తులతో అమ్మవారి ఆలయాలు కిటకిటలాడాయి. ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురిపించి పంటలు బాగా పండించేలా చూడాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మహిళలు తెలిపారు. అంటువ్యాధుల బారి నుంచి ప్రజలను కాపాడు తల్లీ అంటూ పోచమ్మను భక్తి శ్రద్ధలతో కొలిచారు. ఈ కార్యక్రమంలో మాల కులస్తులు ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

### 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలి

### మోమిన్ పేట సిఐ జి వెంకట్

**మోమిన్ పేట ఆగస్టు 21(జనం సాక్షి):** వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలీస్ అనుమతి తీసుకోవాలని మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వెంకట్ సూచించారు. గురువారం పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో గణేష్ ఉత్సవ కమిటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాల ఏర్పాటుకు పోలీస్ శాఖ పోర్టల్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేయాలని తెలిపారు. మండపాల వద్ద డీజేలు,రాత్రి వేళల్లో గుంపులు, విద్యుత్ వైర్ల కింద విగ్రహాలు ఏర్పాటు చేయరాదని హెచ్చరించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్ల వినియోగం అనుమతించబడుతుందని చెప్పారు. మండపాల్లో మద్యం సేవించడం, పేకాట,అసభ్యకర నృత్యాలు, అన్యమతాలను కించపరిచే ప్రసంగాలు,పాటలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరగాలన్నది అని మోమిన్ పేట సిఐ డి వెంకట్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై లు విద్యుత్ శాఖ ఏఈ వెంకట్ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**షాబాద్, ఆగస్టు 21(జనం సాక్షి):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని పహిల్వాన్ చెరువు, మాచనపల్లి చెరువు, చందన వెల్లి చెరువు లు నిండు కుండలను తలపిస్తున్నాయి. గురువారం షాబాద్ పహిల్వాన్ చెరువు అలుగు పారుతుండడంతో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అలుగు దగ్గర ఆంజనేయస్వామికి పూజా కార్యక్రమాలు జరిపి, గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... పాడిపంటలతో రైతన్నలు సమృద్ధిగా వెలగాలన్నారు, మత్స్యకారులు అధిక దిగుబడులు పొందాలన్నారు. గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, గుప్తా, గంధం గౌరీశ్వర్, పాల్గొన్నారు

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

నిలబడి అనారోగ్యం పాలవుతున్నారన్నారు. తక్షణమే బస్సు షెల్టర్ ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డ్రైనేజ్ పైప్ లైన్లు సైజు పెద్దవిగా మార్చి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప లో పారిశుధ్య సమస్య పెద్ద ఎత్తున అపరిష్కృతంగా ఉండటం వల్ల స్థానికంగా ప్రజానీకం తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని వివరించారు. ట్రాన్స్ఫార్మర్స్ వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ప్రమాదాలను నివారించాలని కోరారు. రాజీవ్ గృహకల్ప లో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని అన్ని రోడ్లు సిసి రోడ్లు వేసి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా చూడాలన్నారు. రాజీవ్ గృహ కల్ప నుండి డబల్ బెడ్ రూమ్ వైపు వెళ్లే దారిలో నాల మీద బ్రిడ్జి రోడ్డు అస్తవ్యస్తంగా ఉందని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పూర్తి చేయాలన్నారు. బాచుపల్లి లో 18 19 డివిజన్లో అంబేద్కర్ కాలనీ స్మశాన వాటిక మౌలిక సదుపాయాలు లేక ప్రజానీకం ఉపయోగించుకోవటానికి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున స్మశాన వాటికలో విద్యుత్ సరఫరా లైట్లు స్నానపు గదులు టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. స్మశాన వాటిక కబ్జాకు గురికాకుండా కాంపౌండ్ వాల్ నిర్మించి గేటు నిర్మాణం చేయాలని కోరారు. రేణుక ఎల్లమ్మ టెంపుల్ రోడ్డు శంకుస్థాపన చేశారు కానీ పని ప్రారంభించలేదని ప్రజలకు అసౌకర్యంగా ఉన్న ఈ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వ బోరు మోటర్ రిపేరు చేయించి వెంటనే అంబేద్కర్ కాలనీ వాసులకు నీటి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా అంబేద్కర్ కాలనీలోని ఎలక్ట్రిసిటీ పోల్ నంబర్లు 224, 2 25, 226 ఉన్న గల్లీలో సిసి రోడ్ వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బాచుపల్లి మండల నాయకులు సంతోష్ ,ఎం. చంద్రశేఖర్, బాల వెంకటేశ్వరరావు, మరియు స్థానిక సిపిఎం నాయకులు ఎన్ బాలాపీరు, వెంకటేశ్వరరావు రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## ఐదేళ్ల వారంటీతో ఎయిర్ కూలర్ విడుదల చేసిన కెన్ స్టార్

**ఖైరతాబాద్, ఆగస్టు 21 (జనం సాక్షి) :** దాదాపు మూడు దశాబ్దాలుగా భారత దేశంలో అత్యంత విశ్వసనీయ బ్రాండ్ల లో ఒకటైన కెన్‌స్టార్, భారతదేశ మొట్ట మొదటి 5 స్టార్ బీఈఈ రేటెడ్ ఎనర్జీ ఎఫిషియంట్ ఎయిర్ కూలర్‌ల ప్రత్యేక శ్రేణిని ప్రారంభించినట్లు కెన్‌స్టార్ సీఈఓ సునీల్ జైన్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కొత్త శ్రేణి కూలర్‌లు ఐదేళ్ల వారంటీని అందిస్తాయ న్నారు. ఈ అత్యాధునిక ఆవిష్కరణ కెన్‌స్టార్ 'ది పవర్ ఆఫ్-5' ప్రచారానికి శక్తినిస్తుందన్నారు. ఇది సుస్థిరత్వం, శక్తి సామర్థ్యం పట్ల బ్రాండ్ నిబద్ధతను బలోపేతం చేస్తుందన్నారు. రాజీలేని కూలింగ్ పనితీరును అందిస్తుందన్నారు. కెన్‌స్టార్ నేషనల్ సేల్స్ హెడ్ సంతోష్ భామ్రే మాట్లాడుతూ కొనుగోలుదారుల నమ్మకాన్ని బలోపేతం చేస్తుందన్నారు.

## నూతన మూవీ స్టార్ సెలూన్ని ప్రారంభించిన సినీ హీరో సుమన్



**రాజేంద్రనగర్,ఆగస్టు21( జనం సాక్షి) :** తెలుగు సినీ హీరో సుమన్ బుద్వేల్, కిస్మత్పురా పరిధిలోని మూవీ స్టార్ స్టైలిష్ సెలూన్ ప్రారంభోత్సవంలో అభిమానులు బారులు తీరారు. సుమన్ హీరో వీరాభిమాని గోపాలకృష్ణ నూతన సెలూన్ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా సినీ హీరో సుమన్ ను ఆహ్వానించగా ఆయన హాజరై తెలంగాణ రాష్ట్ర శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ తో కలిసి బుద్వేల్ కిస్మత్ పుర పరిధిలోని న్యూ గ్రీన్ సిటీ కాలనీలోని నూతన సెలూన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజలను చేశారు. ఈ సందర్భంగా హీరో సుమన్ గోపాలకృష్ణను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గోపాలకృష్ణ సుమన్ ఘనంగా సన్మానించి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం కాలనీవాసులు ఆయన అభిమానులు ఆయనతో సెల్ఫీ ఫోటోలు దిగారు. అభిమానుల కోసం ఆయన ఓర్పుతో సమయం కేటాయించడంతో మరింత మంది ఆయనతో ఫోటోలకు పొజులిచ్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పిడి. శ్రీనివాస్ నాయి, స్థానిక గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ గంజాయి వంటి చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలి

### బిఆర్ఆర్ ఫౌండేషన్ బూడిద రామ్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 21(జనం సాక్షి) :** ఆన్లైన్ గేమ్ మరియు బెట్టింగ్ ఆప్ లను నిషేధించడానికి పార్లమెంట్లో బిల్లు ప్రవేశ పెట్టడం తో బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు ముఖ్యంగా దేశంలో యువత యువతని కాకుండా మహిళలు యువత యువకులు విద్యార్థులు అన్ని వర్గాల వారు కూడా ఈ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ ఆన్లైన్ బెట్టింగ్ లు ఆడుతూ లక్షల కోట్లను పోగొట్టుకుని సంసారం నాశనం చేసుకుని చాలా మంది మరియు ప్రాణం మీదికి తెచ్చుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు చాలా ఉన్నాయని అన్నారు. సమాజంలో ఇంకా కొన్ని చెడు వ్యసనాలు డ్రగ్స్, గంజాయి, వాటిపై చట్టం తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బూడిద నరసింహారెడ్డి, నాయకులు భగీరథ సాగర్,మడుపు గోపాల్, దండే నరసింహ, మంగ ఐలేష్, పో రెడ్డి సురేందర్ రెడ్డి, గొరిగి రమేష్, సామల శ్రీనివాస్ రెడ్డి, భీమ అర్జున్ రెడ్డి, పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలకు అండగా ఉంటాం





### కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**హయత్ నగర్, ఆగస్టు 21 (జనం సాక్షి) :** హయత్ నగర్ డివిజన్ కుంట్లూరు రోడ్ లోని మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గతం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కి పాఠశాల సిబ్బంది తెలపడం తో వారు స్పందించి లయన్స్ క్లబ్ ఆఫ్ హయత్‌నగర్ సెంటెన్నియల్ వారి సహకారంతో పిల్లలకు త్రాగు నీటి కోసం వాటర్ ట్యాంక్ ను కార్పొరేటర్ చేతుల మీదుగా స్కూల్ సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు అప్పారావు గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ఎల్లవేళలా మా సహాయ సహకారాలు ఉంటాయని, గతం లో ఒక రిఫ్రిజిరేటర్ ను ప్రాథమిక పాఠశాలకు అందించడం జరిగిందని వారు తెలిపారు. పాఠశాల సమీపం లో ఉన్న ఆట స్థలం లో చెట్లు, చెత్త, చెదారం పెరిగి పాములు, విష పురుగులు తిరుగుతున్నాయి, ఖాళీ స్థలానికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని పాఠశాల సిబ్బంది కార్పొరేటర్ కు తెలిపారు. వెంటనే వారు సంబంధిత అధికారు లతో ఫోన్లో మాట్లాడి పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులు మల్లారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, రాము, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనజ, ఉపాధ్యాయులు వడ్ల సురేష్ కుమార్, మల్లిక, జెస్సికా రత్న, బిజెపి నాయకులు పారంద మహేష్, ఎర్రవెల్లి సత్యనారాయణ, నరసింహ, శక్తి సింగ్, తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 23న శని త్రయోదశి పురస్కరించుకొని

## ముస్తాబవుతున్న ఎన్కతల శనీశ్వర ఆలయం

**మోమిన్ పేట ఆగస్టు 21 (జనం సాక్షి) :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన శంకర్ భారత్ మహారాజ్ ఆశ్రమంలో వెలసిన మండల పరిధిలోని ఎన్క్కతల శనీశ్వర ఆలయం ఎంతో ప్రసిద్ధ దక్కింది వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలం ఎన్కతల గ్రామంలో శంకర్ భారత్ మహారాజ్ ఆశ్రమంలో వెలసిన శ్రీ శనీశ్వర స్వామి అమావాస్య సందర్భంగా ముస్తాబవుతుందని ఆలయ కమిటీ కార్యనిర్వాహణ అధికారి నరేందర్ తెలిపారు సప్త శ్రీ చంద్ర నామ శ్రీ విశ్వ వాసు నామా సంవత్సర శ్రావణ బహుళ అమావాస్య పర్వదినం పరిష్కరించుకుని భక్తుల కష్టాలు బాధలు దూరం చేస్తూ కోరుకున్న వారికి కొంగు బంగారంగా నిలిచి ప్రసన్న వధువుడైన కొండంత అండగా వెన్నంటే నిలిచి భక్తులను కాపాడుతున్న శ్రీ శనీశ్వర స్వామికి నల్ల నువ్వుల నూనె నల్లని పువ్వులు నల్ల గుడ్డలు శని అమావాస్య రోజున తైలాభిషేకాలు చేస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం ఆలయ ప్రాంగణానికి వేలాది భక్తులు తరలిస్తున్నందున దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి నరేందర్ ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం త్రాగు నీటి వసతి ఉచిత వైద్య శిబిరం భక్తులకు రాకపోకల కోసం వికారాబాద్ సంగారెడ్డి శంకర్పల్లి హైదరాబాద్ దూర ప్రాంతాల నుంచి బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకురామని ఈఓ ఆలయ కమిటీ ఈవో నరేందర్ తెలిపారు

## గోబ్యాక్ మార్వాడీ

- తెలంగాణను దోచుకుంటున మార్వాడీలు
- మార్వాడీలపై బీసీసేన నాయకుని తిరుగుబాటు



**జిల్లేడ్ చౌదరిగుడా (జనంసాక్షి) :** ఎక్కడో రాసుకున్న మార్వాడీ గోబ్యాక్ చౌదరిగుడాకు అంటుకుంది.రాష్ట్ర వ్యాప్తం గా మార్వాడీ గోబ్యాక్ నినాదం ఊపందు కుంది ఇందులో బాగంగానే జిల్లేడ్ చౌదరిగుడా మండల్ బీసీ సేన అధ్యక్షుడు బోయ చెన్నయ్య కూడా మార్వాడీ గోబ్యాక్ నినాదాన్ని ఎత్తుకున్నాడు.మార్వాడీ లను తెలంగాణ నుంచి తరిమివేయలనే సంకల్పంతో ఉద్యమంగా పోరాటానికి నడుంబిగించాడు. చౌదరిగుడాలో భారీగా మార్వాడీలు చేరుకొని వైషల వ్యాపారాన్ని స్వర్ణకారుల వ్యాపారాలను లాకొని వారి వ్యాపారాలను పూర్తిగా దెబ్బ తీశారు మార్వాడీలే స్వర్ణకారుల ప్రవర్తిస్తుంన్నారని పేర్కొన్నారు.కులవృతులకు అవకాశం లేకుండా పోతుంది తెలంగాణలో తెలుగు మాట్లాడటానికి రాణి మార్వాడీలు తెలుగు వలనే తగుబోతులని హేళనచేస్తున్నారు వాలు ఎక్కడినుంచో వచ్చి మనలను హేళన చేస్తుంటే ఊరుకునేది లేదని అన్నారు.

## బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

### బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



**నాచారం (జనంసాక్షి) :** బీసీల రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 25వ తేదీన హైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో చేపడుతున్న బీసీల సత్యాగ్రహ దీక్షను వెనుకబడిన తరగతుల ప్రజలు హాజరై మన హక్కుల సాధన కోసం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, బి. సి ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తే స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. బీసీలంతా ఐక్యమని, ఒక్క గళమై గర్జిస్తే మన హక్కులు మనం సాధించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి సర్వీస్ యాదవ్, కృష్ణ గౌడ్, రాజు ముదిరాజ్, నాయి బ్రాహ్మణ సంఘం రాజేష్, రజక సంఘం కిషోర్, ముదిరాజ్ సంఘం రాజు, తదితర బిసి నాయకులు పాల్గొన్నారు.

## 50 కేంద్రాల్లో విజయ డెయిరీ పార్లర్లు

**సిటీబ్యూరో, ఆగస్టు 21 :** మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం స్టాండింగ్ కమిటీ సమావేశం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల రూంలో జరిగింది. ఈ సమావేశంలో 32 అంశాలు, ఏడు టేబుల్ అంశాలకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ వెల్లడించారు. అంతకు ముందు రామంతాపూర్‌లో కృష్ణాష్టమి శోభయాత్రలో కరెంట్ షాక్‌తో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాప సూచకంగా సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. నానల్‌నగర్ వార్డులోని టౌలీచౌకీ ప్లై ఓవర్ కింద నిర్మించిన 18 వెడ్డింగ్ షాపులను మూడేండ్ల పాటు టెండర్ కమ్ ఓపెన్ బహిరంగ వేలం ద్వారా అద్దెకు ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. 25 సంవత్సరాల కంటే ఎక్కువ గడువు ముగిసిన ఖాళీ షాపులకు వేలం నిర్వహించేందుకు, గడువు ముగిసిన లీజులను పొడగించడానికి, అద్దె పెంచేందుకు సభ్యులు ఆమోదించారు.50 కేంద్రాల్లో విజయ డెయిరీ పార్లర్ల ఏర్పాటుకు కమిటీ ఆమోదించింది. 404 ట్రాఫిక్ సిగ్నల్స్ నిర్వహణ, కొత్త సిగ్నల్స్ స్థాపనకు రూ. 72.31 కోట్లతో టెండర్లు ఆహ్వానించేందుకు.. ఎల్ఈడీ స్ట్రీట్ లైట్ల ఈఈఎస్ఎల్ టెండర్ పూర్తయినందున ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లు, సీసీఎంఎస్ ప్యానళ్ల నిర్వహణ, స్థాపనకు రూ. 897 కోట్లతో టెండర్లు ఆహ్వానించేందుకు కమిటీ ఆమోదం తెలిపింది.

### డబల్ బెడ్ రూమ్ ఇండ్ల

## సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి పి సత్యం



**శామీర్ పేట్ ( జనం సాక్షి) :** తూముకుంట డబల్ బెడ్ రూమ్ ఇండ్లను గురు వారం రోజు సిపిఎం బృందం వెళ్లి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నాము. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సత్యం మాట్లాడుతూ.. రోడ్డుపైన బస్ స్టాప్ లేకపోవడం వలన రాకపోక లకు ఇబ్బంది అయి రెండు కిలోమీటర్లు అదనంగా నడవవలసి వస్తుంది. మహిళల భద్రతను దృష్టిలో పెట్టుకొని పోలీస్ పెట్రోలింగ్ సాయంత్రం వేళల్లో రావాలని ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం. పక్కనే చెరువు ఉండడం వలన ఇప్పుడు వర్షాకాలం చెరువు నుండి కట్ట లీకై నీరు మొత్తం ఇండ్లలోకి ప్రవహిస్తుంది. చెరువు కట్టను మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ఇక్కడి వాసులకు స్థానికంగా ఒక అంగన్వాడీ సెంటర్ ను అలాగే ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఒక రేషన్ షాపును కూడా ఏర్పాటు చేయ్యాలని డిమాండ్ చేస్తున్నాం. పై సమస్యల పరిష్కారానికై ఈనెల 25న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నాం. ఈ ధర్నాలో అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర అశోక్ జిల్లా నాయకులు ఎం నరేష్, ఎం కిష్టప్ప స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

### సమాజ సేవకులు భాస్కర్ గౌడ్



**దోమ ఆగస్ట్ 21 జనం సాక్షి :** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామనికి చెందిన గార్లపల్లి ఆశమ్మ అనారోగ్య కారణంతో మృతి చెందరు. ఈ విషయం తెలుసుకున్న సమాజ సేవకులు భాస్కర్ గౌడ్ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నల్ల సాయిలు, అంజిలయ్య, నర్సిములు, వెంకటయ్య, మైసయ్య, తదితరులు ఉన్నారు.

## 565 గ్రాముల ప్రీమెచ్యూర్ బేబీకి ప్రాణం పోసిన వైద్యులు

కొండాపూర్, ఆగస్టు 21 : 23 వారాల సమయంలో 565 గ్రాముల బరువుతో జన్మించిన ప్రీమెచ్యూర్ బేబీకి మెరుగైన వైద్య సేవలందించి ప్రాణం పోశారు మెడికవర్ వైద్యులు. అనంతరం శిశువును తల్లిదండ్రులకు చెంతకు చేర్చారు. నెలలు నిండకుండా పుట్టిన శిశువులు బ్రతకడం ప్రపంచ వ్యాప్తంగా చాలా అరుదు. ఈ సందర్భంగా నియోనాటాలజిస్ట్ ఛీఫ్ కన్సల్టెంట్ డాక్టర్ రవీందర్‌రెడ్డి పరిగే మాట్లాడుతూ.. సోమాలియా దేశానికి చెందిన ఓ మహిళకు ఏప్రిల్ 18వ తేదీన మాదాపూర్‌లోని మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ దవాఖానలో 23 వారాల సమయంలో 565 గ్రాముల బరువుతో ఆడ శిశువుకు జన్మనిచ్చింది. కాగా నెలలు నిండకుండా, తక్కువ బరువుతో పుట్టిన శిశువుకు ఇంటెన్సివ్‌కేర్ యూనిట్‌లో 115 రోజులుంచి, మెరుగైన వైద్య చికిత్సనందించడంతో 2 కిలోల బరువుతో ఎలాంటి సమస్యలు లేకుండా డిశ్చార్జి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్స్టెట్రిషియన్, గైనకాలజిస్ట్ డాక్టర్ రాధిక, డాక్టర్ నవిత, డాక్టర్ వంశీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ లేని వాహనాలపై కేసులు

సిటీబ్యూరో: ఇన్సూరెన్స్ లేని వాహనాలపై ఆర్టీఏ అధికారులు దృష్టి సారించారు. గ్రేటర్ వ్యాప్తంగా 22 వాహనాలపై కేసులు నమోదు చేశారు. చాలా మంది ఇన్సూరెన్స్ రెన్యూవల్ చేయించుకోకుండానే వాహనాలు నడుపుతున్నారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే గట్టెక్కించే ఇన్సూరెన్స్ విషయంలో నిర్లక్ష్యంగా ఉండకూడదని అధికారులు చెబుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దాదాపు 84,45,304 వాహనాలు ఉన్నాయి. ఇందులో ద్విచక్ర వాహనాలు 58,71539 వాహనాలు ఉండగా, కార్లు ఆ తర్వాతి స్థానంలో ఉన్నాయి.